
# అప్పు ఇవ్వను




పాలకోడేటి సత్యనారాయణరావు

'అప్పు ఇవ్వను'— కరెక్టే! ఎక్కడా అచ్చు తప్పులు లేవు. చెప్పింది చెప్పినట్లుగా సరిగ్గా, అక్షరాలా సరిగ్గానే రాశాడు ఆర్టిస్ట్ ప్రభాకర్.

"ఏమిటో నీదంతా చాదస్తం!" అన్నాడు ప్రభాకర్ ఆ బోర్డును నా కందిస్తూ — కొంత చనువుగా, కొంత మందలింపుగా.

నవ్వేశాను. ప్రభాకర్ మాటల్లో నాకు రేపటి నుంచీ చుట్టుపక్కల వాళ్ళు, స్నేహితులు అనే వేళాకోళాలు ఇప్పుడే ప్రతిధ్వనించాయి. అయినా పట్టించుకో దల్చుకోలేదు.

"నవ్విపోదురు గాక ..." అన్న పద్ధతిలో బోర్డును మరోసారి సరిచూసుకొని "థాంక్ యూ!" అంటూ అందించాను ప్రభాకర్‌కు. ప్రభాకర్ ఆ బోర్డు పాక్ చేస్తున్న సమయంలో పర్సుతీసి లెక్కప్రకారం డబ్బు సిద్ధంచేసి ఇచ్చేశాను. నవ్వుతూ ప్రభాకర్— "నువ్వు బోర్డు పెట్టుకున్నావు కానీ, నేను బోర్డు పెట్టకపోయినా అప్పు ఇవ్వని మాటమాత్రం వాస్తవం" అన్నాడు.

నవ్వేశాను.

ప్రభాకర్‌నే అడిగి రెండు మేకులుకూడా కొన్నాను, సరిపోయే సైజువి.

ఇంటికొచ్చి తలుపు మధ్యలో అందరికీ కొట్టొచ్చే పద్ధతిలో కనపడేట్లు మరీ ఆ బోర్డుకు మేకులుకొట్టి తగిలించాను.

ఇంట్లోంచి కరుణ వచ్చింది. "ఏమిటి, స్వాగతం బోర్డు తగిలిస్తున్నారు?" అనడిగింది. అడుగుతూనే తలుపు ముందుకు వచ్చి చూసింది. చూసీచూడగానే నిర్ఘాంతపోయింది.

"అయ్యో ఇదేం బోర్డండీ 'అప్పు ఇవ్వను'. ఇవ్వకండి. కానీ అమాత్రానికే ఒక పాలసీ నిర్ణయంలా దాన్నో బోర్డు కట్టించి మరీ వీధిలో వేళ్ళాడదీయటం ఏమిటండీ? నయం, ఇంకానూ నేనైనా చూశాను లేకపోతే నలుగురూ చూసి పక్కున నవ్వుకొనేవారు" అంది గుక్క తిప్పుకోకుండా.

అసలు బోర్డు చూడగానే మనిషి నివ్వెరపోయి మాటా పలుకూ లేకుండా ఉండిపోతుం దనుకున్నాను కానీ, కరుణ ఇలా ఆకాశవాణిలో ప్రసంగ వ్యాసం చదివినట్లు నోటికొచ్చిందంతా అనేస్తుం దనుకోలేదు.

ఈ వూళ్ళో వాళ్ళకంటే జవాబు ఇవ్వక్కర్లేదు. ఇవ్వకపోయినా చెల్లుతుంది. కానీ, ఇంటి ఇల్లాలు— పైగా ఇంట్లో ఉంటూ ఈ బోర్డు కట్టేవాన్ని ఒక కంట కనిపెట్టాల్సిన వ్యక్తి కావటంతో కరుణకు నచ్చచెప్పటం తప్పనిసరి అయిపోయింది నాకు.

"కరుణా! నీకు తెలుసుకదా— గతచరిత్ర మనది!" అన్నాను నేను ఉపోద్ఘాతంలా.

ఆ మాటకే విద్యుదాఘాతం తగిలినట్లు కరుణ ఉలిక్కిపడింది. "మనది అనకండి! ఉండే గతచరిత అంతా మీకే! నేను నెత్తీ నోరూ కొట్టుకుంటూనే చెప్పాను ఆ వేళ ... అయినా విన్నారు కాదు. ఎందుకని వింటారు —చెడుకాలము దాపురించిన వారు మిత్ర వాక్యమును వినరు, వారు మూర్ఖులు? అంటూనే చిన్నయసూరి నీతి చంద్రికలో ఎపుడో రాశారు!"

"కరుణా! ప్లీజ్ ... స్టాప్" అన్నాను నేను. లేకపోతే ఇంక ఆ ప్రవాహానికి అడ్డూ ఆపూ ఏదీ ఉండదు. నన్ను, నా వాళ్ళను ఇటు ఏడు తరాలు, అటు ఏడు తరాలు గుర్తు చేసుకుని మరీ...!

"స్టాప్! నాకు తెలుసు. అంతకన్నా మీరేమీ అనలేరు, చెయ్యలేరు అని.'"

"బుద్ధొచ్చింది కదా నాకు! వచ్చింది అన్న సంగతిని అక్షరాలా రాయించి — అంటే, అలాగే రాస్తే బాగుండదు కాబట్టి కొంచెం మార్పులూ చేర్పులతో రాయించి మరీ తగిలిస్తున్నా కదా!" అన్నాను నేను. అంటూనే ఆ బోర్డుకేసి చూశాను— మరోసారి గర్వంగా. అచ్చుతప్పుల్లేవు. నా మనసులోని భావాలు అద్దంలా ఆ బోర్డుమీద నాకు కనిపిస్తున్నాయి.

గత కాలంలో నేను తినేసిన ఎదురు దెబ్బలు, పొరబాటు బాటున జరిగిన సంఘటనలూ అన్నీ నాకు కనిపిస్తూనే ఉన్నాయి. ఆ బోర్డును చూస్తుంటే— ఇంక ఏ పొరపాటూ జరిగే అవకాశం లేదని నాకే ధైర్యంగా ఉంటోంది.

నిజమే—

ఆ పొరపాటు మళ్ళీ చేస్తావా? ఇంకోసారి చస్తే కూడా అలాటి పొరపాటు మళ్ళీ చేయను. చేసి, ఇప్పటిలా లెంపలు వేసుకుంటూ కూర్చోను!

బుద్ధి వచ్చేసింది.

వచ్చిందా? కాదు— కొనుక్కోవాల్సి వచ్చింది. బజార్లో ఎక్కడా అమ్మరు కాని, వస్తువును నేను అక్షరాలా వెయ్యి రూపాయలు పోసి మరీ కొనుక్కోగలిగాను. అదీ, అలాటిలాటి వాళ్ళ దగ్గరా? చెప్పుకోవాలంటేనే ఇబ్బందిగా ఉంది. అసహ్యంగా ఉంది. కానీ, ఎలా? గతాన్ని తల్చుకొంటే గానీ, భవిష్యత్తుకు మోక్షం ఉండదు గనుక చెప్పుకోవాల్సి వస్తోంది.

అవును — ఆవిడ స్వయానా నాకు తోడబుట్టిందే! ఒక రెండేళ్ళు నా కన్నా ముందున పుట్టింది. ఒకే అమ్మగన్న పిల్లలమేకానీ, మా అమ్మ నాకు కొంచెం అన్యాయం చేసింది. ముందుగా పుట్టిన దానికి అన్ని బుద్ధులూ వెన్నతో పోసి పెంచింది! అమ్మ చెప్పిన మంచి మాటలు దానికి చెవికి యెక్కాయో లేదో, అది నేర్చుకొందో లేదో నాకు తెలీదు. కానీ ... అమ్మ నేర్పక పోయినా దానికి స్వతహాగానే కొన్ని అల

వాటు పడ్డాయి. బహుశా ఇవన్నీ జీవితంలోంచి, తన లాటి మరి కొందరు అమ్మలక్కలు, అక్కచెల్లెళ్ళు మంచీ నేర్చుకొందేమో తెలీదు!!

డబ్బు!''

రెండక్షరాల మాట. కానీ దానికి ఎంతశక్తి! ఎన్ని రంగులు, ఎన్ని వలలు, ఎన్ని మాయలు, ఎన్ని జిత్తులు ... ఇంకా ఎన్ని ఎన్నెన్నో ...! ఈ సంగతి నాకన్నా ముందు పుట్టిన అది తెలుసుకొంది.

అందుకే రాత్రింబవళ్ళు కష్టపడి నాలుగుడబ్బులు సంపాదించుకొన్న నాకు నాలుగు మంచి మాటలు చెప్పింది. ''ఈ పాడు లోకంలో ఎవ్వరూ నీకు సాయం చేసేది నేను తప్ప!' అంది. ఎటొచ్చీ ''ఇప్పుడు నువ్వు నీ దగ్గర మొత్తాన్ని నాకు సర్దు''మంది. అనక ''ఒక వారం గడువు ఇస్తే, నీకు అవసరం వస్తే అలా పైసంతో అప్పజెప్పేస్తా'' నంది.అవసరమైతే ''నేను కూడా నీకోసం ఏమైనా చేస్తాను, ఎంతైనా సర్దు తాను'' అంది.

నేర్చుకున్నాను నేను గొప్ప గుణపాఠం! అలాటిది ఇలాటిదా మళ్ళీమా ... డబ్బు ... డబ్బుతోటిదే ఈ లోకం. దాన్ని మించిన బంధం లేదు, దాన్ని మించిన శత్రువూ లేదు. ఆ డబ్బుకోసం ఏ గడ్డి అయినా తిను. ఆఖరికి తోబుట్టువులను సైతం నిలువు లోతుల్లోకి ముంచు! ఏమీ కొంప మునిగి పోదు.

ఎందుకు జరిగిం దిలా అని ఆలోచిస్తే తప్పు నాదేనని తేలుతోంది. నాకు తెలుస్తోంది. నా దగ్గర రూపాయి ఉంటే, ఎవరైనా అడిగితే తొంభై పైసలు అప్పుఇచ్చే తత్త్వంనాది. ఆ తర్వాత నాకోసం మళ్ళీ పది పైసలు అప్పుకే బయలుదేరే పద్ధతి నాది.

తప్పు, ఈ విధానం తప్పు. అందుకే రాయించాను ఈ బోర్డు. అప్పు ఇవ్వను! ఇవ్వనుగాక ఇవ్వను.

ఇప్పుడు నా దగ్గర వంద రూపాయలు ఉంటే అర్ధ రూపాయి ఎవరికైనా అప్పు అడిగితే, నాలుగు కల్లబొల్లి కబుర్లు చెప్పి, మొసలికన్నీళ్ళే కారు

నాకు తలకొట్టేసినంత పని అయింది. చాల డామేజింగ్ స్టేట్‌మెంట్ ఇచ్చేస్తోంది ఇంటి ఇల్లాలు! ఆ రోజు తన మాట వినలేదని ఈ రోజున ఇన్‌సల్ట్ చేసేస్తోంది. ఏంచేస్తాను మరి. తలవంచుకున్నాను.

ముకుందం నవ్వాడు: ''అలా అనకండి. లాభం లేదా అంటే ఉందనే అనాలి! నిజానికి నే నొచ్చింది నీడిని డబ్బు అడుగుదాం అని, అప్పుగా! కానీ ఇప్పుడు ఆ అవకాశం లేదు గదా! ఇంతకుమించి ఇంకా ఏం కావాలి మీకు?''

బతికిపోయాను. నా బోర్డుకు ఫస్ట్ సక్సెస్ ఇది! ముకుందం ఆ పని మీద వచ్చాడో, లేదో గానీ నన్ను మాత్రం ఒడ్డున పడేశాడు. నా బోర్డు తలుపుమీద మంచి, బాయిలర్‌లోకి పోకుండా కాపాడాడు. ముకుం దానికి మనసులోనే జోహార్లు చెప్పుకొన్నాను.

బోర్డు ఉన్న మహత్యమో, ఏమో గానీ ఆ తర్వాత ఎవరూ నన్ను అప్పు అడగనే లేదు. అదృష్టం



ఫోటో: మురళీకృష్ణ మోహన్

ఆఖరికి ఏంచేసింది??

తల్చుకొంటే బాధగా ఉంది. గుండె కోతగా ఉంది. నా కష్టాల్ని ఎవరో దౌర్భాగ్యులు ఇంకా దోచు కుంటున్నట్లుగానే ఉంది.

ఆఖరికి — ఆ తోడబుట్టినదే నా డబ్బు మింగే సింది!

''ఎప్పుడిస్తావు డబ్బు'' అని అడిగితే లేనంది. రూపంది! ఆఖరికి—''నీ దగ్గర నేను డబ్బు తీసు కున్నానా?'' అంది. సాక్ష్యాలూ, రుజువులూ లేని హత్య అది!! ఎంత జాగ్రత్తగా అమలులో పెట్టింది.

ఆశ్చర్యంవేస్తోంది ఇప్పటికీ — దానికి అన్ని తెలివితేటలు ఎక్కడిది అని?

నెత్తిన కొంగు మిగిలింది నాకు. ఒంట్లో రక్తం కరిగించి, రోజులో అధికభాగం అక్కడా ఇక్కడా చాకిరీచేసి పైసా పైసా కూడబెట్టిన సొమ్ము ఆఖరికి దొంగల పాలయింది.

ఒలికించి, ఆఖరికి అప్పు అడిగే వ్యక్తినుంచే అర్ధ రూపాయి ఎదురు పుచ్చుకోగలను! నేనూ నేర్చు కొన్నాను జీవితం నేర్పిన గుణపాఠాన్ని! అక్క అంది స్తున్న అపూర్వ జీవిత సత్యాన్ని!!

ముకుందం వచ్చాడు ఆ రోజు ఉదయమే.

తలుపు మీద బోర్డు చూశాడు. నవ్వాడు.

ఎందు కిలాటి పని చేశావ్?'' అన్నాడు ముకుందం.

నేను నవ్వేశాను—ఏమని జవాబివ్వాలో తెలీక!

కరుణమాత్రం టక్కున చెప్పేసింది: ''ఆయన దంతా అదోతత్త్వంలెండి! ఎముకల్ని మెళ్ళో వేసుకొని తిరిగే పద్ధతి! ఎందు కా బోర్డు చెప్పండి ఇప్పుడు? జరగాల్సిన నష్టం అంతా జరిగే పోయింది. ఇప్పుడు ఆకులు పట్టుకొంటే ఏం లాభం, బోర్డులు కట్టు కొంటే ఏం లాభం?''

బాగుండి నేనూ ఎవర్నీ అప్పు అడగనే లేదు. ప్రభుత్వం వారు కనికరించి, నా కష్టానికి ప్రతిఫలంగా నెలనెలా

ఆఖరి రోజున లెక్కకట్టి అప్పజెప్పన్న మొత్తం— మిగలక పోయినా సరిపోతోంది. అక్క మిగిల్చిపెట్టిన బోర్డు మాత్రం నిరంతరం నాకు కర్తవ్య బోధ చేస్తూనే ఉంది!

కానీ, ఎక్కడో నా జాతకంలోనే ఏదో లోపం ఉందనుకుంటాను!

అందుకే!

ఆ బోర్డు పెట్టి అయిదారు నెలలైనా కాలేదు కానీ ... నేను స్వయంగా అప్పుకోసం బయలుదేరాల్సి వచ్చిన పరిస్థితి వచ్చింది.

పిల్లల స్కూల్లో యూనిఫారాలు మార్చారు. కొత్త క్లాసుల్లోకి వచ్చారు కనుక పుస్తకాలు కొనాలి. జోళ్ళు కొనాలి, బాక్సులు కొనాలి. ఇవికాక ఇంకా

ఇతర ఖర్చులా, వెచ్చాలా ... ఏ పద్ధతిలో వేసినా బడ్జెట్‌లో జమా ఖర్చులు సరితూగటం లేదు. లోటు బడ్జెట్ స్పష్టంగా దర్శనం ఇస్తోంది!

గత్యంతరం లేక ముకుందం ఇంటికే వెళ్ళాను. కాఫీ తాగాక, కాసేపు కులాసా కబుర్లు చెప్పాక, అంతసేపు దాచిన చల్లముంత తీసి బయటపెట్టాను.

ముకుందం నవ్వాడు.

"బోర్డు లేదు కానీ, నా పద్ధతీ అంతే! నీ దగ్గరే నేర్చుకొన్నాను నేను. అప్పు ఇవ్వటం దేనికీ, నీలాగ మోసపోవటం దేనికి, ఆ తర్వాత బోర్డులు కట్టుకోవటం దేనికి? అందుకే చేతులు కాలక మునుపే..."

తల కొట్టేసిన ట్లయింది నాకు.

పొరపాటయింది. ముకుందాన్నే కాదు, ఎవర్నీ అడగ కూడదు. ఈ ఆర్నెల్ల కాలంలో మా ఇంటికి ఎందరో స్నేహితులు, చుట్టాలూ వచ్చి వెళ్ళి ఉంటారు. వాళ్ళంతా నాకన్నా ముందే నా అనుభవం లోని విజ్ఞాన్ని గ్రహించ గలిగారు. నా జీవితంలోంచి నేను నేర్చుకొన్న పాఠం ఇప్పుడు నాకే అప్ప జెప్పుతున్నారు.

"థాంక్స్!" అన్నాను నేను లేచి నిలబడుతూ.

సోఫాలోంచి ముకుందం కూడా లేచాడు—నన్ను సాగనంపే పద్ధతిలో. అక్కడితో ఆగక—"ఒక్కమాట చెప్తాను, ఏవీ అనుకోవు గదా!" అన్నాడు.

అయిపోలేదన్న మాట ఇంకా ఈ ముకుందంగాడి హితబోధ! అడిగింది అప్పు. అదివ్వటం లేదు సరికదా, ఇప్పుడు నీతి వాక్యాలు చెప్తున్నాడు! రోట తల వంచాను. ఇక దెబ్బలకు వెరవటం తెలివితక్కువ.

"చెప్పు" అన్నాను.

"ఇలా అంటున్నానని ఏవీ అనుకోకు! అప్పు ఇవ్వటం ..."

"తెలివి తక్కువ పని! నేను చెప్పిన సంగతే కదా అది!" అన్నాను నేను, ముకుందం అంటున్నదాన్ని కట్ చేస్తూ.

"సరే, నువ్వు చెప్పేది చెప్పావు. నన్ను చెప్పనీయ్. ఇది నీ వాక్యం కాదు. ఇది నా అభిప్రాయం. 'అప్పు ఇవ్వను' అని బోర్డు పెట్టుకొన్న వాడివి! నీకు ఇది చెప్పచ్చో కూడదో నాకు తెలీదు కానీ, విను! అప్పు ఇచ్చేదీ, పుచ్చుకొనేదీ డబ్బు అని నీ అభిప్రాయం. పోనీ ఎగగొట్టేదీ డబ్బేనని నీ అభిప్రాయం! నా వూహ అదికాదు. డబ్బు అనేది కేవలం ఒకమాడియం.

ఇచ్చి పుచ్చుకొనేది డబ్బుకాదు మనసు! నీ కష్టాల్లో తోడుగా నేను ఉన్నానని చెప్పేందుకు అదో సాధనం! అంతేకానీ, డబ్బొకటే ప్రధానం కాదు. ఇప్పటి ఈ రోజుల్లో డబ్బుకు ప్రాధాన్యం పెరిగిందేకానీ, ఆ డబ్బును అప్పుగా ఇచ్చి పుచ్చుకోవటంలోమాత్రం మనసుకే ప్రాధాన్యం ఉందని నా నమ్మకం! సరే, ఒక రిద్దరు ఎగగొడతారు డబ్బు! పోనీ, అంతటితో సరికదా ఆ నష్టం! మిగిలిన దంతా నీకు లాభమేకదా! ఇదీ నా ప్రిన్సిపల్!!"

ముకుందం ఆగాడు.

చెప్పాల్సింది ఇంకా ఉందో—లేదో నాకు తెలీదు కానీ, నాకు అంతా అర్థమయిపోయింది.

రెండు పదాల బోర్డు పెట్టుకొన్నాను నేను, అచ్చుతప్పులు లేకుండా! కానీ, ఎంత తప్పు జరిగి పోయింది. నా హితులకు, స్నేహితులకు, నా వారికి నా మనసులో చోటులేదని ఎంత అసభ్యంగా ప్రకటించు కున్నాను ఇన్నాళ్ళు.

ఇంటి కొచ్చేశాను.

తలుపుమీద అచ్చుతప్పుల్లేని ఆ బోర్డు, నేను చేసిన తప్పుని మాత్రం అక్షరాలా చాటిచెప్తోంది.

ఇంట్లోకి గభాలున వెళ్ళి, ఒక్క ఉరుకుతో కట్టింగ్ ప్లేయర్ తెచ్చి ఆ బోర్డును వూడబీకాను.

నా మనసు ఇప్పుడు నిర్మలంగా ఉంది. ఇంతకు మునుపటికన్నా ఇపుడు విశాలంగా ఉంది, అప్పు ఇచ్చినంత ఆనందంగా ఉంది.

ముంకుందం ఎంతటి జీవిత సత్యాన్ని చెప్పాడు. మనసులో అతనికి అప్పుపడ్డాను! ఇది తీర్చలేని అప్పు అన్న సంగతి నాకు తెలుస్తూనే ఉంది! ★


మీ కేశ సౌందర్యాభివృద్ధికి కొబ్బరినూనె కంటె అతి ఉత్తమమైనదేది?

**కేశవర్థినిని**

చేర్చిన కొబ్బరినూనె

OBM 6119/TG






ఔను! మీరు ప్రతి నిత్యమూ తలకు రాసుకుంటూన్న కొబ్బరినూనెలో కొన్ని చుక్కలు కేశవర్ధినిని కలపండి. తల చర్మానికి అంటేటట్టుగా తలకు రాసుకోండి. ఇదే అందంగా తల వెంట్రుకలు పెరగ డానికి సాంప్రదాయిక రహస్యము-కేశవర్ధిని. వెంటనే ఒక బాటిల్ కేశవర్ధినిని కొని వాడండి.




కేశవర్ధిని ప్రోడక్ట్స
మద్రాసు-600 087